రవిదాస్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మాట్లాడుతున్న మాజీమంత్రి పుష్పలీల

రవీంద్రభారతి, ఫిబ్రవరి 16 : సద్గురు రవిదాస్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలని అఖిల భారతీయ రవిదాసీయ ధర్మ సంఘటన తెలంగాణ రాష్ట్ర ప్రచారక్ ప్రమోద్ మహారాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ.. మాదిగ చామర్ కులంలో పుట్టి ఆధ్యాత్మికమార్గంలో మహారాజులను ప్రభావితం చేసిన మహనీయుడు రవిదాస్ అని కొనియాడారు. కార్యక్రమంలో మోహన్, నానాపురం శివరాజ్ మాదిగ, కొమ్ము ప్రవీణ్ కుమార్, నల్ల రాధాకృష్ణ పాల్గొన్నారు.

డైలీ ఆవిష్కరణ

వైద్య, ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని టీపీసీసీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. శుక్రవారం కోఠిలోని తెలంగాణ వైద్య, ప్రజా రోగ్య ఉద్యోగుల సంఘం(హెచ్-1) యూనియన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన యూనియన్ డైరీని ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. - **సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 16**

రూ. 88 లక్షలతో వీడీసీసీ పనులు ప్రారంభం

బ్రహ్మంగారి టెంపుల్ కమాన్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

రెయిన్‌బో హోంలో బీఆర్ఎస్ నాయకులు రవీంద్ర కోకతో కలిసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 16 : పార్శిగుట్ట – రాంనగర్ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టనున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. రాంనగర్ బ్రహ్మంగారి టెంపుల్ కమాన్ వద్ద రూ. 88 లక్షలతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ ఎం.సుప్రియానవీన్ గౌడ్‌తో కలిసి ముషీరాబాద్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్డు తవ్వకాలు, డ్రైనేజీ, తాగునీటి పైపులైన్ నిర్మాణ, మరమ్మతు పనులు పూర్తి చేసి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ గీత, ఏఈ దాస్, బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, శ్రీధర్‌రెడ్డి, శివముదిరాజ్, ఆకుల అరుణ్‌కుమార్, భిక్షపతి యాదవ్, దీన్‌దయాల్ రెడ్డి, శ్రీధర్‌చారి, టెంట్‌హౌస్ శ్రీను, భాస్కర్ నేత, శ్రీధర్‌గౌడ్, రవియాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగ్, బీజేపీ కో – కన్వీనర్ నవీన్ గౌడ్, అనిల్ పాల్గొన్నారు.

విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి..

కవాడిగూడ, ఫిబ్రవరి 16 : విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలోని రెయిన్‌బో హోంలో తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నగర యువజన విభాగం సీనియర్ నాయకుడు రవీంద్ర కోక ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 426 కోట్లు మంజూరు చేసిందని, నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండా శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు, కొమ్ము రాజేశ్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

గోల్నాక, ఫిబ్రవరి 16 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు అంబర్‌పేట నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు. నేడు గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గోల్నాక శంకర్‌నగర్‌లోని పార్టీ క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కటింగ్‌తో పాటు పలు సేవాకార్యక్రమాలు నిర్వహిసున్నట్లు బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

సుప్రీం తీర్పు అభినందనీయం

కవాడిగూడ, ఫిబ్రవరి 16 : ఎల్‌క్లోరల్ బాండ్ల జారీని ఎస్‌బీఐ నిలిపివేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. వివరాలు ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచడం సమాచార హక్కుకు కాలరాయడమేనన్నారు. ధర్మాసన తీర్పును గౌరవించి కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంస్కరణలో భాగంగా నిధుల విధానంలో పారదర్శకత ఉండే విధంగా చూడాలన్నారు.

PUBLIC NOTICE

The general publics are hereby informed that our client **Smt PATEL HARITHA HINDHU** Alias **C.ARUNAKUMARI W/o Sri PATEL VIJAY HINDHU,** Age: 45 Years, OCC: House Wife, R/o H.No. 2-2-1103/9, Sri Krishna Seethala Devi Temple, Veg. Market, Golnaka, Amberpet, Hyderabad -500013,Telangana State intends to purchase of the property i.e.bearing Municipal H.No. 2-2-1074/6/403, **"SIRI KODANDA RAMA NILAYAM"**, on Plot No.14, in survey Nos.547 & 548, admeasuring 500 Sq.Yards or 418 Sq.Meters, Situated at Ward No.2, Block No.2, Amberpet, Hyderabad-500013, Telangana State, having plinth Area of admeasuring 1335 Square Feet,(including common Areas), together with undivided share of land admeasuring 40 Square Yards or 33.44 Square Meters, out of total and 500 square Yards, in premises bearing GHMC No.2-2-1074/6, on Plot No.14, in survey Nos.547 & 548, admeasuring 500 Sq. Yards or 418 Sq. Meters, situated at ward No.2, Block No.2, Amberpet, Hyderabad -500013,Telangana State,from its lawful owner **Smt. GUDIPATI VANI, W/o. GUDIPATI AMARSIMHA REDDY,** aged about 54 Years, Occ: Housewife, R/o. H.No.2-2-1074/6/403, "SIRI KODANDA RAMA NILAYAM", Amberpet, Hyderabad-500013,Telangana State,who are holding title of the same.

Boundaries of Flat No.403 (GHMC No. 2-2-1074/6/403) are here under shown: Boundaries of Entire Land: 1. North: 35'-0" Wide Road. 2. South: House of Laxman Rao, 3. East : Plot No.13 of Laxman Rao. 4. West : 20'-0" Wide road. Boundaries of Flat No.403: 1. North: Open to Sky. 2. South: Corridor, Staircase & Open to Sky. 3. East: Open to Sky. 4. West: Open to sky.

Therefore, the general public are hereby informed that any person or persons including Banks and Financial Institutions having any kind of objection, right, claim or interest or title by way of Mortgage or pledge or in any other manner in respect of the above said property, such person shall contact the undersigned within 15 days from the date of publication of this notice, along with documentary evidence in person, otherwise our client shall proceed with the sale transaction and get the sale deed registered as per law in her favour and any claim or objection thereafter shall be deemed to have been waived.

Sd/- **P. VIJAY HINDHU,**
Advocate,
High Court of Telangana
H.NO. 2-2-1103/9, Sri Krishna Seethala Devi Temple, Veg. Market, Golnaka, Amberpet, Hyderabad -500013, Telangana State.
Email ID: Pvijayhindhu@gmail.com
Cell: 9985545506

కులగణన తీర్మానం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం సంతోషకరం

అబిడ్స్, ఫిబ్రవరి 16 : రాష్ట్రంలోని బీసీ కుల గణనతో పాటు సమగ్ర కుటుంబ సర్వేపై అసెంబ్లీలో తీర్మానం చేయడం సంతోషకరమని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ ఇన్‌చార్జి కె.వెంకటేశ్ పేర్కొన్నారు. కుల గణన చేపడితే బీసీలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతాయన్నారు. ఎన్నికలకు ముందు రాజీవ్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానం చేపట్టడం జరిగిందన్నారు. బీసీల కుల గణన తీర్మానం ప్రవేశ పెట్టినందుకు గాను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఏకగ్రీవంగా.. ఆమోదించడం హర్షణీయం

అసెంబ్లీలో బీసీ కుల గణన సమగ్ర తీర్మానం శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదిచడం హర్షణీయం అని తెలంగాణ గౌడ కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాల్‌రాజ్ గౌడ్ అన్నారు. గా బీసీ సమాజం తరపున ఆయన శుక్రవారం ముఖ్యమంత్రిని కలిసి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, బీసీ సంఘాల అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. - **చిక్కడపల్లి, ఫిబ్రవరి 16**

కులగణన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

కాచిగూడ, ఫిబ్రవరి 16 : కులగణన చేయడానికి కేంద్రంపై ప్రతిపక్ష పార్టీలు ఒత్తిడి పెంచాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ అధ్యక్షతన శుక్రవారం కాచిగూడలో 14 బీసీ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య బీసీల పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు. కార్యక్రమంలో నందగోపాల్,రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు వెంటనే అందజేయాలి

10 నెలలుగా ఉపకార వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని పీజీ వైద్య విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కోఠిలోని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కార్యాలయం ఎదుట తమకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేసిన అనంతరం టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లగా 10 రోజుల్లో ఉపకార వేతనాలను అందిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపకార వేతనాలను అందజేయాలని టీవీవీపీ కమిషనర్‌ను కోరారు. - **సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 16**

సమస్యలు పరిష్కరించాలి

గుడిమల్కాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణ నగర్ కాలనీ, బాలాజీ నగర్ కాలనీల ప్రజలకు ఫంక్షన్ హాళ్ల నుంచి సమస్యలు ఎదురవుతున్నాయని కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు దక్షిణ పశ్చిమ మండలం అడిషనల్ డీసీపీ అశ్వాక్, ఏసీపీ జావిద్, ఇన్‌స్పెక్టర్ రాజులకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో రెండు కాలనీల ప్రతినిధులు బల్వంత్ రెడ్డి, అనీల్ చారి, ఏఎస్. రావు, మల్లిఖార్జున్ అడికి, రాజు, రాంరెడ్డి పాల్గొన్నారు. - **కార్వాన్, ఫిబ్రవరి 16**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పికొట్టాలి

మాట్లాడుతున్న అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్,ఫిబ్రవరి 16 : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరిని తిప్పికొట్టాలని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం ఫెడరేషన్ పిలుపు మేరకు టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో ఒక్కరోజు సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ ధర్నా నిర్వహించారు. ఉద్యోగులందరూ నల్లబ్యాజీ ధరించి పాల్గొన్నారు. ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జగదీశ్వర్ మాట్లాడుతూ.. పీఎఫ్ఆర్‌డీఏ చట్టం తొలగించి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ.. 6956 స్టాఫ్ నర్సులు, 16,604 పోలీస్ కానిస్టేబుల్స్‌ని నియమించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్నా కార్యక్రమానికి అనుమతించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రచార కార్యదర్శి శైలజ, హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షులు కేఆర్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఉమర్‌ఖాన్,కురాడి శ్రీనివాస్,నరేశ్ కుమార్, సభ్యులు సుజాత, ఖాలేద్ అహ్మద్, బి శంకర్, శ్రీధర్ నాయుడు, ముఖీం ఖురేషీతో పాటు 50 శాఖల యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులు అమానుషం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 16 : క్రైస్తవులపై దాడులు చేయడం అమానుషం అని హెబ్రోను సొసైటీ సభ్యులు అన్నారు. జన్వాడలో జరిగిన ఘటనను ఖండించారు. గోల్కొండ హెబ్రోన్ చర్చిలో విలేకరుల సమావేశంలో శుక్రవారం సొసైటీ ప్రధాన కార్యదర్శి ఆర్.వీరాచారి మాట్లాడారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా దాడికి పాల్పడిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాం

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తామని గోషామహల్ ట్రాఫిక్ ఏసీపీ ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆసిఫ్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణాగౌడ్‌తో కలిసిఆసిఫ్‌నగర్, మెహిదీపట్నం డివిజన్లలో పర్యటించారు. జాన్‌దార్‌నగర్‌లో ప్రైవేట్ హాస్టల్స్ వారు ఇండ్ల ఎదుట పార్కింగ్ చేస్తున్నారని స్థానికులు నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్‌కు ఫిర్యాదు చేయడంతో స్థానికులతో చర్చించారు. యజమానులకు పార్కింగ్ విషయంలో నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. - **మెహిదీపట్నం, ఫిబ్రవరి 16**

మద్యం సేవించిన వాహనదారులకు జైలు

కాచిగూడ, ఫిబ్రవరి 16 : మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహనదారులకు కోర్టు జరిమానాతో పాటు జైలు శిక్ష విధించింది. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాచిగూడ, బర్కత్‌పుర ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం సేవించి నడుపుతున్న 8 మంది వాహనదారులపై కేసు నమోదు చేశారు. నాంపల్లి 7ఎంఎం కోర్టులో హాజరుపరుచగా ఏడుగురికి రూ.2100 జరిమానా, ఒక్కరికి 2 రోజులు జైలు శిక్ష విధించింది. శుక్రవారం మరోవ్యక్తి రెండు సార్లు తనిఖీల్లో పట్టుబడి, జరిమానా కట్టని కారణంగా అతనికి న్యాయమూర్తి 7 రోజులు జైలు శిక్ష విధించారు.

ఉచిత పక్షవాతం వైద్యశిబిరం

కాచిగూడ,ఫిబ్రవరి 16: శ్రీశ్యామ్ బాబా మందిర్‌లోని శ్రద్ధ కేడియా ఫిజియోథెరిపి సెంటర్‌లో 24 వరకు ఫిజియోథెరిపి, కిట్స్‌ను ఉచితంగా అందిస్తున్నట్లు హ్యూమానిటీ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ కొండ శ్రీనివాస్‌రావు తెలిపారు. వివరాలకు 994 9238492లో సంప్రదించాలని కోరారు.

4జీ, 5జీ సేవలను ప్రారంభించాలి

బీఎస్ఎన్ఎల్ భవన్ ఎదుట నిరసన తెలుపుతున్న బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి సుశీల్‌కుమార్

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 16 : బీఎస్ఎన్ఎల్ సంస్థ బలహీనపడుతుండటంతో వినియోగదారులు ఇతర టెలికాం కంపెనీల వైపు మొగ్గు చూపుతున్నారని బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎం. సుశీల్‌కుమార్ అన్నారు. శుక్ర వారం బీఎస్ఎన్ఎల్ ఈయూ సెంట్రల్ సెక్రటేరియట్ న్యూఢిల్లీ ఇచ్చిన పిలుపు మేరకు ఆదర్శ్‌నగర్‌లోని బీఎస్ఎన్ఎల్ భవన్ ఆవరణలో ఒక్కరోజు సమ్మెను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 4జీ, 5జీ సేవలను తక్షణమే ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షన ర్స్ అసోసియేషన్ సర్కిల్ కార్యదర్శి రామచంద్రుడు, ఆల్ ఇండియా వర్కింగ్ ఉమెన్ కోర్ కమిటీ సభ్య రాలు పి.పద్మావతి, ఉద్యోగులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

142 జీవోను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదు

ఉద్యోగుల హక్కులకు భంగం కలిగించే 142 జీవోను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదని పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొందుగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కోఠిలోని డీహెచ్ కార్యాలయం ముందు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వైద్య ఉద్యోగుల మహాధర్నాను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాబర్ట్ బ్రూస్, వేణుగోపాల్‌గౌడ్, గోవిందరెడ్డి, అనిల్ కుమార్, బీసీ శ్రీనివాస్, విజయభాస్కర్, భూషణ్, మహిళా నాయకులు మహాలక్ష్మి,రామలక్ష్మి, రామేశ్వరి, కవిత, రమాదేవి, విజయ, కాంట్రాక్టు వైద్యుల సంఘం నాయకులు అరవింద్ పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు ఉద్యోగుల హక్కు..

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు ఉద్యోగుల హక్కు అని అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు, టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం ఎంప్లాయీస్ ఫెడరేషన్ పిలుపు మేరకు టీఎన్జీవో నగర శాఖ అధ్యక్షుడు కట్కూరి శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో బొగ్గుల కుంటలోని భీమా భవన్ ఆవరణలో ఒక్కరోజు సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ ధర్నాను నిర్వహించారు. ధర్నాకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం అసోసియేట్ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రచార కార్యదర్శి శైలజ, నగర శాఖ సహ అధ్యక్షులు నాగిరెడ్డి, సభ్యులు వరలక్ష్మి, ప్రశాంతి, అవినాశ్,దాస్, రమేశ్,బాలాజీ, వివిధ శాఖల అధ్యక్ష,కార్యదర్శులు,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ఎంలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని క్రమబద్ధీకరించాలి

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా డిమాండ్ చేశారు. శుక్రవారం కోఠిలోని నేషనల్ హెల్త్ మిషన్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌ని కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు సుమన్, నరసింహా, గుణవతి పాల్గొన్నారు.

నేడు వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడీ మీటింగ్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 16 : వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడీ మీటింగ్ శనివారం గోషామహల్ యూనియన్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.జైరాజ్ తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు జి.రాంబాబు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ ఉద్యోగ, కార్మికులు హాజరు కావాలని కోరారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందని తెలిపారు.

డీసీగా విద్యాధర్ పదవీ బాధ్యతల స్వీకరణ

అబిడ్స్, ఫిబ్రవరి 16 : జీహెచ్ఎంసీ పద్మాలవ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎస్.విద్యాధర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన డి. బాలయ్యను నకిరేకల్ కమిషనర్‌గా బదిలీ చేసి ఆయన స్థానంలో గజ్వేల్ కమిషనర్‌గా పని చేసిన విద్యాధర్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా విద్యాధర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పౌర వసతులను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఏ విధమైన సమస్యలున్నా తనకు ఫిర్యాదు చేస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు.

అసంఘటిత కార్మికులకు భద్రత కల్పించాలి

అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని బహుజన సంఘాల జేఏసీ నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మె గ్రామీణ బంద్‌లో భాగంగా 23 బహుజన కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ , కార్మిక సంఘాల నాయకులు కేసీఎస్ ప్రసాద్, కుమార్, అనిల్, పులి కల్పన పాల్గొన్నారు. - **కవాడిగూడ, ఫిబ్రవరి 16**

తాత్కాలిక ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

కవాడిగూడ, ఫిబ్రవరి 16 : గ్రామీణ బ్యాంకుల్లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల సర్వీసును క్రమబద్ధీకరించాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాల రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి. రవికాంత్, ఎస్. వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో15 వేల మంది తాత్కాలిక ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రస్థాయి ధర్నా నిర్వహించారు. గ్రామీణ బ్యాంకుల న